# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

భత్యాలు — ఇంటి అద్దె భత్యం – 2010 సవరించిన వేతన శ్రేణులు -తొమ్మిదవ వేతన సవరణ సంఘ సిఫార్సులు –ఆమోదించడమైనది - ఉత్తర్వులు – జారీ.

---

## ఆర్థిక ( వేతన సంఘం I ) శాఖ

ప్ర.భుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 64 తేది 09-03-2010

పరిగణన పత్రాలు

1. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 107 ఆర్థిక (వేతన సవరణ సంఘం ) శాఖ తేది 15-04-2008
2. ప్రభుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 438 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 07-07-2008
3. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 483 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 12-10-2009
4. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 52 ఆర్థిక (వేతన సవరణ సంఘం ) శాఖ తేది 25-02-2010

---

**ఉత్తర్వు : -**

రెండవ పరిగణన పత్రం లో తొమ్మిదవ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, శ్రీ సి.ఎస్. రావు ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) వారిని వేతన సవరణ సంఘ కమీషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పిమ్మట, పైన పేర్కన్న మూడవ ప్రభుత్వ ఉత్తర్వులలో వేతన సవరణ సంఘ విధివిధానాలను విస్తృతం చేసిఅదనంగా మరికొన్ని విధులు చేరుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.వేతన సవరణ సంఘం తన నివేదికను 05-12-2009 ప్రభుత్వానికి సమర్పించింది..

2. తొమ్మిదవ వేతన సవరణ సంఘం ఇతర సిఫార్సులతో పాటు, ఇంటి అద్దె భత్యం పై ఈ క్రింది సిఫార్సులు చేసింది –

i. ఇంటి అద్దె భత్యం చెల్లింపు నిమిత్తం నగరాల, పట్టణాల ప్రస్తుత వర్గీకరణ, ప్రస్తుత రేట్లు కొనసాగేది.

ii. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం చెల్లిస్తున్న ఇంటిఅద్దె భత్యం పరిమితి రూ.6000 నుండి రూ.12000 లకు పెంచేది.

iii. ఇతర ప్రదేశాలలో ప్రస్తుతం చెల్లిస్తున్న ఇంటిఅద్దె భత్యం పరిమితి రూ.4000 నుండి రూ.8000 లకు పెంచేది

iv. ప్రస్తుతం అమలులో ఉన్న నిర్దేశిత నగరాలలో, పట్టణాలలో చెల్లించే ఇంటి అద్దె భత్యాన్ని అదే రేటులో ఆయా నగరాలలో, పట్టణాల మునిసిపల్ పరిధి నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న ప్రాంతాలలో చెల్లించే పద్ధతి కొనసాగేది.

v. పది సంవత్సరాలకు జరిగే జనభాలెఖ్ఖల ఆధారంగా మాత్రమే ఇంటి అద్దె భత్యాన్ని చెల్లించడానికి నగరాల, పట్టణాల వర్గీకరణ జరగాలి.

3. పై సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. తదనుగుణంగా,ఈ క్రింది విధంగా ఆజ్ఞాపించడమైనది.

a) ఇంటి అద్దె భత్యం చెల్లింపు నిమిత్తం నగరాల, పట్టణాల ప్రస్తుత వర్గీకరణ, ప్రస్తుత రేట్లు జి.ఓ. (పి) నం. 230, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 15.09.2005, జి.ఓ. (పి) నం. 456, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 08.12.2005, జి.ఓ. (పి) నం. 181, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 29.6.2006, జి.ఓ. (పి) నం. 10, ఆర్ధిక శాఖ (వేతన సంఘం ) తేది 17.01.2008 లలో ఉత్తర్వుల ప్రకారం ఈ క్రింది విధంగా కొనసాగుతాయి.

| నగరాలు పట్టణాలు | ఇంటిఅద్దె భత్యం శాతం |
|---|---|
| గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ | 30 |
| గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్,రాజమండ్రి, కాకినాడ, ఏలూరు,విజయవాడ, గుంటూరు,నెల్లూరు,కర్నూలు, కడప,తిరుపతి, అనంతపూర్,వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం | 20 |
| శ్రీకాకుళం, విజయనగరం, మఛలీపట్నం, ఒంగోలు, అదిలాబాద్,చిత్తూరు, మహబూబ్ నగర్, ఖమ్మం, సంగారెడ్డి, నల్గొండ, అనకాపల్లి, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నర్సాపురం, గుడివాడ,తెనాలి, నర్సరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, మంగళగిరి, పొన్నూరు, చీరాల, కావలి, గూడూరు, మదనపల్లి,శ్రీకాళహస్తి, ప్రొద్దుటూరు, రాయచోటి, గుంతకల్లు, హిందూపూర్, ధర్మవరం, తాడిప్రత్తి, కదిరి, ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూర్, సిద్దిపేట, బోధన్, బెల్లంపల్లి, మందమర్రి, నిర్మల్, కాగజ్ నగర్, మంచిర్యాల్, జగిత్యాల,సిరిసిల్ల, కొత్తగూడెం.పాల్వంచ, మిర్యాలగూడ, సూర్యపేట,భీమవరం, బొబ్బిలి, తుని, సామర్లకోట, పిఠాపురం, అమలాపురం, నూజివీడు, సత్తెనపల్లి, వినుకొండ, మార్కాపూర్, కందుకూర్, కల్లూరు (కర్నూలు జిల్లా), రాయదుర్గ్, వనపర్తి, గద్వాల్, భువనగిరి,కోదాడ, కోరుట్ల, కామారెడ్డి, తాండూర్ | 12.5 |
| మిగిలిన అన్ని ప్రాంతాలు | 10 |

b) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం చెల్లిస్తున్న ఇంటిఅద్దె భత్యం పరిమితి రూ.6000 నుండి రూ.12000 లకు పెరుగుతుంది.

c) ఇతర ప్రదేశాలలో ప్రస్తుతం చెల్లిస్తున్న ఇంటిఅద్దె భత్యం పరిమితి రూ.4000 నుండి రూ.8000 లకు పేరుగుతుంది.

4. 2010 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న అందరి ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థల, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులకు సంస్థల వర్క్ ఛార్జిడ్ ఉద్యోగులకు పై ఉత్తర్వులు వర్తిస్తాయి.

5. 2005 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న ఉద్యోగులకు, ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తూ యు.జి.సి. లేదా ఐ.సి.ఏ.ఆర్. లేదా ఏ.ఐ.సి.టి.ఇ. వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న భోదన సిబ్బందికి, ఆలిండియా సర్వీస్ అధికారులకు పై ఉత్తర్వులు వర్తించవు.

6. ప్రస్తుతం అమలులో ఉన్న నిర్దేశిత నగరాలలో, పట్టణాలలో చెల్లించే ఇంటి అద్దె భత్యాన్ని అదే రేటులో ఆయా నగరాలలో, పట్టణాల మునిసిపల్ పరిధి నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న ప్రాంతాలలో చెల్లించే పద్ధతి కొనసాగుతుంది.

7. పది సంవత్సరాలకు జరిగే జనభాలెఖ్ఖల ఆధారంగా మాత్రమే ఇంటి అద్దె భత్యాన్ని చెల్లించడానికి నగరాల, పట్టణాల వర్గీకరణ జరగుతుంది.

8. ఆంధ్రప్రదేశ్ హయ్యర్ జ్యుడిషియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ సర్వీస్ లకు చెందిన అధికారులకు వేరే ఉత్తర్వులు జారీ అవుతాయి.

9. ఈ ఉత్తర్వులు 01-02-2010 నుండి అమలులోకి వస్తాయి.ఫిబ్రవరి 2010 నెలకు ఇంటిఅద్దె భత్యం బకాయిలు ఉద్యోగుల భవిష్యనిధికి జమ అవుతాయి.భవిష్యనిధి లేని ఉద్యోగులకు ఈబకాయిలు కంపల్సరీ సేవింగ్స్ ఖాతాకు జమ అవుతాయి. 2010 సవరించిన వేతన శ్రేణులలో ఏప్రెల్ 2010 లో చెల్లించే మార్చి నెల జీతంతో ఈ ఉత్తర్వుల ద్వారా మంజూరైన ఇంటిఅద్దె భత్యం నగదురూపంలో చెల్లింపబడతుంది.

10. ఈ ఉత్తర్వులు ఇన్స్ పెక్టర్, ఆ క్రింది స్థాయిపోలీసులకు వర్తించవు. వారికి గృహ శాఖ (Home Department) నుండి వేరుగా ఉత్తర్వులు జారీ అవుతాయి.

11. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎమ్ప్లాయ్ మెంట్ (హెచ్.ఆర్.ఎ) నియమావళికి అవసరమైన సవరణలు వేరుగా జారీ అవుతాయి.

12. ఈ ఉత్తర్వులు ఇంటర్నెట్ లో లభ్యమవుతుంది. దీనిని htpp://www.aponline.gov.in, htpp://www.apfinace.gov.in నుండి పొందవచ్చు.

**( ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆజ్ఞల మేరకు మరియు వారి పేరుపై)**

**జి. సుధీర్**

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ మహాగణకుల వారికి

ఇతర ఎడ్రస్ ఎంట్రీస్

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది //

విభాగాధికారి